**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08.10.2018.**

# ఇంటి దొంగతనానికి పాల్పడిన కేసులో ఎనిమిది మంది నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.215/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసులో నిందితులైన మధ్యప్రదేశ్‌కు చెందిన 1) అజయ్ విష్ణు(28), 2) రాజు (19), 3) రామదాస్(30), 4) చెంచల్(35), 5) విజయ్(25), 6) ధర్మ(35), 7) ప్రతాప్(40), మరియు ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన 8) సురేష్(45)లపై ది.08.10.2018న 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలోని పాత ఎస్.బి.ఐ కాలనీకి చెందిన చిన్న అంజనీకుమార్ ఇంటిలో ది.29.06.2017వ తేది రాత్రి సమయంలో పై ఎనిమిది మంది నిందితులు ఇంటి వెనుక ఉన్న హాలు తాళాం పగలకొట్టి మరియు కిటికీ ఊచలను వంచి ఇంటిలోని నగదు మరియు నగలు దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో చిన్న అంజనీకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ సుబ్రహ్మణ్యంగారు కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా నిందితులైన మధ్యప్రదేశ్‌కు చెందిన 1) అజయ్ విష్ణు(28), 2) రాజు (19), 3) రామదాస్(30), 4) చెంచల్(35), 5) విజయ్(25), 6) ధర్మ(35), 7) ప్రతాప్(40), మరియు ఉత్తర్ ప్రదేశ్‌కు చెదిన8) సురేష్(45)లు నేరం ఒప్పుకున్నందున 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి డి.షర్మిలా గారు ది.08.10.18న నిందితులకు ఒక్కొక్కరికి నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---